## అక్షరసంభంధమైన కట్టడపురాయి నెం: 135

# నీ తలంపులను వివేచించుము

## ( Discern Your Thoughts)

హెబ్రీ4:12-13, "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించు నంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్ప చెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది". "బ్రెన్హాం సోదరుడా, దయచేసి వివరించండి ఒక వ్యక్తి తన సొంత ఆలోచనలను

తలంచుచున్నాడో, లేక ఒక వేళ దయ్యము అతడు తప్పుగా తలంచునట్లు ఆ తలంపులను అతనిలో ఉంచుచున్నదేమో, మరి విశేషముగా, నీవు ఎరిగియున్నట్లైతే, నీవు వాటిని తలంచవు". అప్పుడు, అది వాక్యమునకు వ్యతిరేకముగా యున్నదైతే, అది సాతాను యొక్క ఆలోచనయై యున్నది. అది వాక్యముతో యున్నట్లైతే, అది దేవుని యొక్క ఆలోచనయైయున్నది. అది తప్పు ఆలోచనలైయున్నటైతే, అది దయ్యమై యున్నది. అవి వాక్యము యొక్క మరియు

దేవుని యొక్క తలంపులైతే, అది దేవుని యొక్క ఆలోచనయై యున్నది. ఇంకా మన దినము యొక్క ప్రవక్త ముందుకు ప్రశ్నించబడినాడు: "బహుశ ఒక ప్రత్యేకమైన విషయమును గూర్చి, నీ మనస్సులో దయ్యము కొన్ని తలంపులను యుంచినట్లైతే, వాటిని ఎలా జయించాలి లేక ఎలా వదిలించుకోవాలి?".

దాని నుండి ఒక దానికి ఒకటి వ్యతిరేకముగా తీసుకొనుము. నీవు ఒక క్రైస్తవుడవై యున్నప్పుడు, నీవు ఒక క్రైస్తవుడవు కాదని వాడు నిన్ను ఆలోచింప చేసినప్పుడు, దానికి వ్యతిరేకముగా తీసుకొనుము, చెప్పు, "నేను ఒక క్రైస్తవుడను". నీ అనుభవము దేవుని యొక్క వాక్యముతో జోడుగా యున్నంత వరకు, చెప్పు, "నేను ఒక క్రైస్తవుడనై యున్నాను". ఇంకా వేరే ఏదైనను, అలాగునే ప్రవర్తించుము.

క్రీస్తు రాజులకు రాజు మరియు ప్రభువులకు ప్రభువైయున్నాడు. అభిషేకించ బడిన మెస్సీయా, విశ్వాసి ఆ వాక్యమును పట్టుకొని యుంటాడు. దేవుడు మరియు ఆయన వాక్యము ఒక్కటే. నేను మరియు నామాట ఒక్కటే, నీవు మరియు నీ మాట ఒక్కటే. అలాగైతే దానిపై ఆధారపడవద్దు, ఆయన తలంపులను వాడుము; ఆయన తలంపును వాడుము, అప్పుడు నీవు దేవునిలో భాగమై యున్నావు, కారణము ఆయన వాక్యము మరియు నీవు ఒక్కటే యైయున్నావు. చూడు? అప్పుడు నీవు రాజ్యములో యున్నావు. అప్పుడు మనము దేవుని యొక్క ప్రత్యక్ష పర్చబడిన వాక్యమై యున్నావు. ఆయన సంఘము అలాగునే యుండాలని దేవుడు కోరుచున్నాడు. ఆ వ్యక్తి లో ఆయన యొక్క సొంత విత్తనము లేకుండా, ఆయన తన్ను తాను ఎలా ప్రత్యక్షపర్చు కొనగలడు, నీవు నీ యొక్క సొంత తలంపులను తలంచినపుడు, దేవుడు నీ ద్వారా ఎలా ప్రత్యక్షపర్చబడతాడు ? అయితే దేవుడు ఖచ్చితముగా దానినే కోరుచున్నాడు: సమస్తమును వదిలిపెట్టి ఆయనను వెంబడించుము. అదే దేవుడు కోరుచున్నది. దానిని మనము కూడా చేయవలసియున్నది. కొన్ని సార్లు మన సొంత తలంపులను మనము విడిచిపెట్ట వలసి యున్నది. మన తలంపులు దేవుని వాక్యమునకు ఎక్కడైనా వ్యతిరేకముగా యున్నట్లైతే, మన సొంత ఆలోచనను తప్పకు మనము విడిచిపెట్టి, ఆయనను వెంబడించాలి. మరియు మనము ఆయనను వెంబడించే ఒకే మార్గము, ఆయన వాక్యమును వెంబడించి, దానికి లోబడుటయే. దేవుని యొక్క విన్నపము, మరియు దేవుడు కోరుకొనేది, మనము సమస్తమును త్యజించి ఆయనను వెంబడించుటయే.

ఇప్పుడు, బైబిలును వ్రాసిన అదే దేవుడు నీలో యున్నట్లైతే, నీవు నీ సొంతము కాదు. నీవు లోక కార్యములకు మృతి చెందియున్నావు. నీవు నీ యొక్క సొంత తలంపులకు మృతి చెందియున్నావు. మరియు క్రీస్తు యేసులో యున్న మనసు నీలో యున్నది, అప్పుడు అక్కడ ఆయనను వెంబడించుటకు, నీవు సమస్తమును విడిచిపెట్టు చున్నావు. నీ సొంత తలంపులు కాదు; ఆయన ఏమి చెప్పుతాడో అదే. "ప్రభువా, నా ఇష్టము కాదు, కాని నీ ఇష్టము", అప్పుడు నీవు దేవుని యొక్క వాక్యముతో వరస కట్టుట ప్రారంభిస్తావు..

నీవు చనిపోవలసి యున్నది. నీవు తిరిగి పుట్టుటకు ముందు. నీవు చనిపోవలసి యున్నది. ఏ విత్తనమైనా అది తిరిగి ఉత్పత్తి చేయుటకు ముందు, అది చనిపోవలసి యున్నది. అది చనిపోనిదే. అది ఒంటిగా యుండును. (యోహాను 12:24). ఒక మనిషి తన సొంత ఆలోచనకు తప్పక చనిపోవలసి యున్నది. అతని మార్గములోనికి వచ్చే దేవుని వాక్యమునకు తప్ప, మరి దేనికైనను అతడు తప్పక చనిపోవలసి యున్నది. అది దేవుని యొక్క షరతుయై యున్నది. మన సొంత తలంపులపై మనము ఆయనను కలుసు కొనలేము. ఆయన ఏమి చేయమని చెప్పాడో దాని మీద మనము ఆయనను కలుసుకొంటాము. అదే దేవుడు మనకు సిద్ధపర్చిన మార్గమై యున్నది. ప్రజలు దాని నుండి తప్పించుకొంటారు; అది వారికి అవసరము లేదు. అయితే అది ఆలాగుననే సత్యమై యున్నది. అది మరణమును ఉత్పత్తి చేస్తుంది, నీవు తప్పక చనిపోవాలి, నీ ఆలోచనకు చనిపోవాలి.

మంచిది, అది నాకు తెలుసు, బైబిలు దానిని చెపుతుంది, కాని నేను దానిని గ్రహించలేను. అప్పుడు దేవుడు దానిని బయలుపర్చు వరకు, అక్కడ నిలిచి యుండుము. అది సత్యము. అది తప్పక...అది క్రొత్త జన్మమైయున్నది.

వారు పునరుత్థానమును కలిగియుండుటకు ముందు, వారు నిలువ వేయబడుటను కలిగియుండ వలసియున్నారు. మరియు ఎన్నడైనా సంఘము, ఒక పునరుత్థాన శక్తిని ఎన్నడైనా. చూడగలిగినట్లైతే, దేవునితో నూతన సహవాసములోనికి వెళ్ళక ముందు, అక్కడ తప్పక స్వార్ధమునకు ఒక సిలువ వేయబడుట తప్పక యుండాలి, ఆ ప్రకారము ఒక పునరుత్థానము రాగలదు. మనము తప్పక మన సొంత తలంపులకు చనిపోవలసి యున్నది. మన సొంత మార్గములకు చనిపోవలసి యున్నది. మన చుట్టూ యున్న సమస్తమునకు చనిపోవలసి యున్నది.

ఒక నూతన జీవమును, ఒక నూతన పునరుద్ధానమును చూడగలుగున్నట్లు, శ్రమలగుండా, పరీక్షల గుండా వెళ్ళవలసి యున్నది; ఎన్నడైనా ఒకపాపి, ఒక క్రైస్తవుడిగా మారుటకు ముందు, అక్కడ ఒక మరణము రావలసియున్నది, అప్పుడు ఒక పునరుత్థానము, ఇప్పుడు, మనలను మనము దేవునికి మరియు ఆయన చిత్తమునకు వేసుకొన్నట్లైతే, మరియు మన సొంత తలంపులను నష్టపోయి, క్రీస్తు యొక్క మనస్సును

మనలోనికి రానిచ్చినట్లైతే (ఫిలిప్పీ 2:5), సహజమైన కార్యములు జరిగినట్లుగానే, అదే ఆత్మ మన ద్వారా అవే కార్యములను చేస్తుంది, అదే కార్యము. కారణమే మనగా, మొదటగా మనము ఆ ఉద్ధేశ్యము కొరకే నియంత్రణ చేయుటకు, ఏలుటకు దేవుని స్తుతించుటకు మరియు దేవుని కొరకు జీవించుటకు, సృజించబడి యున్నాము. ఇప్పుడు, యేసు అన్నాడు, "నాయందు మీరు, మీ యందు నా మాటలు నిలిచి యున్నట్లైతే, మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింయబడును....." (యోహాను 15:1-7)

ఇప్పుడు, తండ్రీ, మరియు ఆయన వాక్యము వేరుచేయ బడలేనివి, "ఏలయనగా వాక్యము ఆయన కుమారుడైయున్నాడు. అది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద యుండెను. వాక్యము దేవుడై యుండెను. మరియు వాక్యము శరీరధారియై మన మధ్య నివశించెను" (యోహాను 1:1-14). దేవుడు మరియు ఆయన వాక్యము వేరుపరచ లేనిదై యున్నది. ఆయన వాక్యమును ఎ కలిగియుండకుండా నీవు దేవుని కలిగి యుండలేవు, మరియు ఆయన వాక్యమును నీవు కలిగి యున్నప్పుడు, నీవు దేవుని కలిగియున్నావు.

మొదట, నీవు తప్పక చేయవలసిన పనియే మనగా, నిన్ను నీవు క్రీస్తుకు సంపూర్ణముగా లో పర్చుకొనుము, మరియు నీ మనస్సును ఆయన వాక్యమునకు లో పర్చుము, "ప్రభువా, నా సొంత భావోద్రేకాలపై, నా సొంత తలంపులపై నేను పని చేయను. నేను నీ వాక్యముపై మాత్రమే పని చేస్తాను. దానిని గూర్చి నా సొంత తలంపులను నేను కలిగియుండను".

మంచిది, కాబట్టి వాక్య విశ్వాసులు మరియు ఆత్మ ఒక్కటిగి యుండాలి. మీకు అది అర్థమైనదా? విశ్వాసులు, వాక్యము, మరియు ఆత్మ పరిపూర్ణముగా ఒక్కటై యున్నది. నీవు నీ సొంత ఆలోచనను చేయవు, నీవు నీ సొంత మనస్సును వాడవు. అది అద్భుతముగా లేదా? క్రీస్తు యేసులోని మనస్సు నీలో యున్నది (ఫిలిప్పీ 2:5) చూడండి? నీలోని క్రీస్తు మనస్సు ఆయన చేసియున్నట్లుగా, సరిగ్గా వాక్యమును తీసుకొంటుంది. ఏలయనగా ఆయన వాక్యమై యున్నావు. నీవు దేవుని యొక్క సజీవ వాక్యమై యున్నావు, భూమి మీద ఆయన యొక్క ప్రతినిధులమై యున్నాము (అది సత్యము)

ఆయన పనిని కొనసాగిస్తున్నాము. సంఘము తప్పక ఆ మార్గములో యుండాలి. కాబట్టి అప్పుడు ఆదిమ అపొస్తలుల దినములలో వలె, బైబిలు తిరిగి ప్రత్యక్ష పర్చబడుతుంది. సరిగ్గా శిష్యుల వలె బైబిలు మరలా నీలో జీవించుచున్నది. ఇప్పుడు, నీకు తెలుసా, అక్కడ ఒక సిద్ధపర్చబడిన మార్గము యున్నదని ఎరుగుటకు నేను ఎంతో సంతోషించుచున్నాను, చూడండి, దేనినైనా అక్కడ రెండు మార్గములున్నాయి. అది సరియైన మార్గము మరియు తప్పు మార్గము, మరియు అది నీ మార్గము, మరియు దేవుని మార్గము. నీవు దేవుని యొక్క మార్గములో యుండి, నీ సొంత మార్గమును కలిగి యుండలేవు. మరియు నీవు దేవుని యొక్క మార్గములో యుండి, నీ సొంత మార్గమును కలిగి యుండలేవు. చూడు? కాబట్టి అది ఏదో ఒకటియై యున్నది. అది నీ మార్గమైనా లేక దేవుని మార్గమైనా యైయుండాలి. అది నీ తలంపులైనా లేక దేవుని వాక్యమైనా యైయుండాలి. చూడు? నీవు ఒక దానిని అంగీకరించ వలసియున్నది. నీ సొంత ఆలోచనను నీవు తీసుకొనలేవు. కాబట్టి మనిషి ఒక తప్పిపోయిన వాడిగా పుట్టాడు, మరియు ఎల్లప్పుడు ఒక తప్పిపోయిన వారిగా యుండి యున్నాడు. కాబట్టి ఎందుకు నీ స్వబుద్ధిపై ఆధారపడతావు? దాని యొక్క దేవుని మార్గమును ఎందుకు తీసుకొనకూడదు, కారణము ఆయన ఎల్లప్పుడు నిన్ను సరిగా బయటకు తెస్తాడు.

కారణము గుర్తుంచుకోండి. నీవు ఒకే సారి క్రీస్తు యొక్క మనస్సును మరియు లోకము యొక్క మనస్సును కలిగి యుండలేవు. నీవు ఒకేసారి నీ మార్గములో మరియు దేవుని యొక్క మార్గములో యుండలేవు. దేవుడు తన మార్గమును కలిగి యుండుటకు నీవు నీ సొంత మార్గము నుండి బయటకు రావలసియున్నది. దేనినైనా ఎన్నడైనా నీవు దానిని చేయునది ఆ మార్గములోనే యైయున్నది. నీవు నీ యొక్క సొంత తలంపుల నుండి, నీ సొంత తర్కముల నుండి, తప్పక దూరముగా వెళ్ళిపోవాలి (సామెతలు 3:5-6), తర్కించుటకు ప్రయత్నించ వద్దుబీ కేవలము నమ్ముము (2 కొరింథీ. 10:3-6).

ఒక వేళ మరియు నూతన జన్మను గూర్చి, నూతన జన్మ కాదు, కన్యక పుట్టుకను గూర్చి తర్కించుటకు ప్రయత్నిస్తే ఏమయ్యేది. నన్ను మన్నించండి. ఒక వేళ ఆమె ఇలా చెప్పుటకు ప్రయత్నిస్తే, “ఇప్పుడు, ఒక్క నిమిషము ఆగు. ఇప్పుడు, చూడు. ఏ పురుషుని నేను ఎరుగనిదానను. ఎఎఅలాంటిది ఎన్నడూ అక్కడ యుండి యుండలేదు. నేను ఎలా బిడ్డను పొందగలను? ఓ, నీవు “దానిని నాకు చెప్పలేదు”.

ఆమె ఎన్నడూ దేనికొరకూ కనిపెట్ట లేదు. ఆమె సరిగ్గా దేవుని వాక్యమునొద్ద తీసుకొని మరియు ఆ బిడ్డ కొరకు దేవునికి వందనములు చెల్లించుచుండెను. ఆమె దేనినైనా స్పృశించకముందు, ఏ జీవముకైనా స్పృశించకముందు, ఒక్క సూచన ఆమెకు ఇవ్వబడక ముందు, ఆమె సరిగ్గా దేవుని యొక్క దూతమాటను తీసుకొని, దేవునిని స్తుతిస్తూ, మరియు పురుషుని ఎరుగకుండా, తాను ఒక బిడ్డను పొందబోవు చున్నానని, ప్రతి ఒక్కరికి చెప్పుచుండెను. ఏదైనా సంభవించక ముందే, దేవుని ఆయన యొక్క వాక్యము నొద్ద తీసుకొని, సంతోషించుటకు ప్రారంభించే వారిని, దేవా, మరికొందరు మరియలను ఇక్కడ ఫీనిక్సు చుట్టూ జము అదే నీకు అవసరమై యున్నది అంతరముట్టు కే, కారణము ఆమె పరిశుద్ధాత్మ ద్వారా ఆవరించబడెను (లూకా 1:26-56), మరియు పరిశుద్ధాత్ముడు నిజముగా ఒక వ్యక్తిని ఆవరించినపుడు, వారు దేవునిని ఆయన వాక్యము నొద్ధ తీసుకొంటారు. పరిశుద్ధాత్ముడు ఏమి చెప్పాడో, అది దానిని పరిష్కరిస్తుంది.

ఇప్పుడు, ఆ వెలుగు రిబ్కాను తాకినపుడు, ఆమె తనలోతాను ఏలాగో ఎరిగి యుండెను, అది ఆమెను ఇస్సాకు నొద్దకు తెచ్చెను. ఆమె తన ముఖమునకు ముసుకు వేసుకొనెను. తన సొంత ఆలోచనతో మరి ఏమియు చేయుటను ఆమె కోరుకొనలేదు. ఆ క్షణమునుండి ఇస్సాకుయే ఆమె యొక్క ఆలోచనయై యుండెను (ఆది 24అ॥), మరియు సంఘము దానికై అది, దేవుని యొక్క శక్తిని తాకినపుడు, పరిశుద్ధాత్మ బాప్తిస్మము, సంఘశాఖలు సంఘములో నుండి, కాధలిక్ సంఘములో నుండి, అది ఏమై యున్నప్పటికి, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము ప్రజలకు యధార్ధముగా చేయబడినపుడు, నిత్యజీవమునకు ముందుగా నిర్ణయించబడిన వారు (ఇక్కడ యున్న మీ వలె), దానిని చూస్తారు, మరియు దానిలోనికి నడుస్తారు. అది ఏమైయున్నది? ఒక అతీతమైన సూచన.

అప్పుడు నీవు నీ యొక్క సొంత తలంపులను తలంచుటలేదుబీ నీవు ఆయన యొక్క తలంపులను వాడుచున్నావు. క్రీస్తు యేసు యొక్క మనస్సు మీలోనూ యుండనియ్యుడి (ఫిలిప్పీ 2:5). చూడండీ? ఆయన ఆలోచించే విధానమును చూడండి; ఆయన ఏమి చెపుతాడో దానినే చెప్పుము. "ఒప్పుకోలు", అనగా భావము, "చెప్పిన దానినే మరలా చెప్పుట". ఒప్పుకోలు అనగా దానినే ఒప్పుకొనుట, దానినే తిరిగి చెప్పుట. అలాగైతే నీ సొంత మానసిక ఆలోచనను ఒప్పుకొనవద్దు, అదే ఒప్పుకోలు, తిరిగి జన్మించి, ఆయన వాక్యమును, ఆయన చెప్పిన దానిని ఒప్పుకొనుము. అదే

ఒప్పుకోలు, చెప్పు, "ఆయన పొందిన దెబ్బల ద్వారా, నేను స్వస్థత నొంది యున్నాను" (యెషయా 53:5) ఆయన పొందిన దెబ్బల ద్వారా, ఆయన గాయముల ద్వారా, నేను హక్కులను కలిగియున్నాను, ఇప్పుడే తిన్నగా, రక్షణ కొరకు నేను హక్కును కలిగియున్నాను. పరిశుద్ధాత్మ కొరకు నేను హక్కును కలిగియున్నాను. ఆయన నాకు దానిని వాగ్దానము చేశాడు. అన్నాడు, "అది మీకు మరియు మీ పిల్లలకు, దూరస్థులకు, మరియు మన ప్రభువైన దేవుడు పిలిచిన వారందరికి చెందును", (అ.కా? 2:38-39)

Reference:

"Questions & Ansrers" (64-0830E), Q-No. 387+388, COD-Book pg.1158-1159/"Falling Apart Of The World" (62-1216), par. 118/"The Spoken Word Is The Original Seed", pg. 28+42/"Forsak-ing All"(62-0123).par. E32, E37/"God's Provided Way" (64-0206E), par.32/1 Know", par.61/"Fundamental Foundation Fir Faith"(55-0113), par. E14/"To Whom Is The Arm Of The Lord Re-vealed?" (50-0824), par. E42/"God Has A Provided Way"(62-0728), par.E11 "Witnesses" (54-0303), par. E27-E28/ "Super Sign" (62-0708), par. 140/ "Christ" (55- 0221), par.E49

Spiritual Building-Stone No. 108 (Updated 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham In "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) G.Konduru,

Krishna Dist, A.P.,Pin-521 230. Cell:7337055758